ముందస్తు సంక్రాంతి వేడుకలు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రయివేట్, పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా స్కూల్, కాలేజీ ఆవరణల్లో ముగ్గులు, భోగి మంటలు వేశారు. అక్కడక్కడ పతంగుల పోటీలను నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సంక్రాంతి పాటలు పాడుతూ విద్యార్థులు చేసిన నృత్యాలు, హరిదాసు పాత్రలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు పండుగ ప్రాధాన్యత, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ముగ్గులతోపాటు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


చొప్పదండి: ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న టీచర్లు


ఇల్లందకుంట: సీతంపేట ప్రాథమిక పాఠశాలలో..


తిమ్మాపూర్: శ్రీచైతన్య స్కూల్లో భోగి మంటలు


రామడుగు: రుద్రారం ప్రభుత్వ పాఠశాలలో...


రామడుగు: గోపాలరావుపేట శ్రీప్రగతి స్కూల్లో..


గన్నేరువరం: విజ్ఞాన్ స్కూల్లో..


చిగురుమామిడి: బొమ్మనపల్లి జెడ్పీస్కూల్లో...



రామడుగు: అల్ఫోర్స్‌లో విద్యార్థులతో నరేందర్‌రెడ్డి


గన్నేరువరం: వాగ్దేవి పాఠశాలలో...


గంగాధర: గట్టుభూత్కూర్‌లో భోగి మంటలు


గంగాధర: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


హుజూరాబాద్ మాంటిస్సోరి పాఠశాలలో..

క్లుప్తంగా

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మానకొండూర్: వరిలో మొగిపురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఫ్‌ఎంసీ కంపెనీ రీజినల్ మార్కెటింగ్ మేనేజర్ మణిచందర్ అన్నారు. మండలంలోని గంగిపల్లి గ్రామంలో గురువారం కంపెనీ ప్రతినిధులు రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. డీవీఎం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎఫ్‌ఎంసీ డిస్ట్రిబ్యూటర్ జగన్, కంపెనీ ప్రతినిధులు నరేశ్, అభిలాశ్, లక్ష్మారెడ్డి, శృతి, కె. క్రాంతి సాయికిరణ్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో గురువారం కేంద్రప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. భారతీయ జనతాపార్టీ సిద్ధాంతకర్త పండింట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ రూపొందించిన అంత్యోదయలో భాగంగా మనదేశంలోని పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అవినీతి లేని సుపరిపాలనను అందిస్తున్నారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా తెలంగాణకు రెండు లక్షల యాభైవేల ఇండ్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ తులసిదాస్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మంగీలాల్, జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్త వేణుగోపాల్, ఏఇఓ రాకేశ్, జనార్దన్, రాచపల్లి, మలన్నపల్లి గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ యోజన పథకం అవగాహన సమావేశంలో మాట్లాడారు. చేతివృత్తుల వారు రూ. లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకు రుణం పొందవచ్చన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక్కొక్కరికి సాయం అందించి ఆదుకోవడానికి మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందు కోసం జిల్లా కేంద్రంలో శిక్షణ నిర్వహించి రోజుకు రూ.500 స్టైఫండ్, రూ.15 వేల విలువ చేసే టూల్ కిట్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సీఎస్‌సీ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకటాచారి, రామస్వామి, ప్రవీణ్, ప్రదీప్, మహేశ్, రమేశ్, శ్రీనివాస్, రామకృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లికి చెందిన గంట మధుకర్ అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తరఫున రూ.ఐదువేలు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు జనార్దన్, దాతలు రాజేందర్, జ్యోతిబా పూలే జయంతి కమిటీ గౌరవ అధ్యక్షుడు ఖాలీద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంఘం నాయకులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, మాజీ పోస్ట్ మాస్టర్ ఇల్లందుల సమ్మయ్య, రావుల రాజేశ్ పాల్గొన్నారు.

చెన్నూర్ ఎమ్మెల్యేను కలిసిన సొల్లు బాబు

హుజూరాబాద్: చెన్నూర్ ఎమ్మెల్యే, విశాఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లుబాబు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ట్రస్ట్ తరుపున నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి కోరారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి డీటీఎఫ్–2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గత ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు. రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతంకు తక్కువగా కాకుండా నిధులు కేటాయించాలన్నారు. వివిధ పోస్టులు భర్తీ చేయాలన్నారు. డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అంజయ్య, మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రాజు, శ్రీనివాస్, వెంకటస్వామి, రబియా, జలీల్, పుష్పలత, శారద, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ క్యాలెండర్‌ను రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, పదోన్నతి, బదిలీలు చేపట్టాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. డీటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సంపత్, మండల అధ్యక్షుడు సిహెచ్.వేణు, నాయకులు సమ్మిరెడ్డి, వెంకట్రాజం, వీరస్వామి, ఐలయ్య, రామ్మూర్తి, రత్నం, హెచ్‌ఎం సాంబయ్య, టీచర్లు నాగరాజు, రాజు, మల్లయ్య, శ్రీదేవి, అన్నపూర్ణ, అఫ్జల్ పాల్గొన్నారు.


చొప్పదండి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

క్రీడా వార్తలు

కబడ్డీ పోటీలకు ఎంపిక

గన్నేరువరం: జనగాం జిల్లా దామరకంచలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గన్నేరువరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి బుర్ర విష్ణువర్దన్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామయ్య, పీఈటీ రాజబాబు పాఠశాలలో గురువారం విద్యార్థిని శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేసి అభినందించారు. అలాగే ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ న్యాత స్వప్న, సర్పంచ్ పుల్లెల లక్ష్మీ, ఎస్‌ఎంసీ చైర్మన్ బుర్ర మల్లేశంగౌడ్, ఎంపీటీసీ బొడ్డు పుష్పలత, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విష్ణువర్దన్‌కు అభినందనలు తెలిపారు.

రామడుగులో హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అండర్–19 బాలికల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ పంజాల ప్రమీలజగన్మోహన్‌గౌడ్ ప్రారంభించారు. ఇక్కడ ఎంపికైన జట్టు సభ్యులు ఈ నెల 15 నుంచి 17 వరకు ఆసిఫాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు పాల్గొంటుందని హ్యాండ్‌బాల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేని లక్ష్మణ్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వేణుకుమార్, హెచ్‌ఎం, జిల్లా హ్యాండ్‌బాల్ ప్రతినిధులు నమిలకొండ ప్రభాకర్, వెంకటేశ్, యశోద, సుస్మిత, రాజు, అమర్, సాయికృష్ణ, శివాజీ, సూర్యతేజ, విజయ్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

సైదాపూర్: మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థి సుంకె వంశీ హైమర్‌త్రో ఈవెంట్‌లో జాతీయ స్థాయిలో ఏడో స్థానం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రిన్సిపాల్ ఫర్హానా గురువారం అభినందించారు. డిసెంబర్ 26 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో వంశీ అత్యంత ప్రతిభ కనబరిచాడు. వైస్ ప్రిన్సిపాల్ మోయిస్, ఫిజికల్ డైరెక్టర్ ఉయ్యాల విష్ణువర్దన్, అధ్యాపకులు అభినందించారు.

క్రీడలతో స్నేహభావం

తిమ్మాపూర్: క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ అన్నారు. మండలంలోని నుస్తులాపూర్‌లో ఎన్‌పీఎల్ క్రికెట్ పోటీలను గురువారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. విద్యార్థులు, యువకులు ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వంగల శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు సన్మానం

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్‌కు చెందిన బూట్ల భాస్కర్ కూతుళ్లు కళ్యాణి, కవిత కరీంనగర్‌లో నిర్వహించిన కరీంనగర్ డెయిరీ ముగ్గుల పోటీల్లో పాల్గొని తొలి రెండు స్థానాల్లో నిలిచి బహుమతులు సాధించినట్లు డెయిరీ గ్రామ చైర్మన్ జాగిరి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా గురువారం డెయిరీ కేంద్రంలో వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గునుకుల ప్రభాకర్‌రెడ్డి, కొర్వి కొమురయ్య, కార్యదర్శి న్యాలపట్ల శంకర్, పాడి రైతులు కొర్వి సంపత్, లింగంపల్లి కిష్టయ్య, సుధగోని శేఖర్, న్యాలపట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమాచారం

హుజురాబాద్ ఎంవీఐగా ఈశ్వర్ సింగ్ ఠాకూర్


ఎంవీఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

హుజూరాబాద్: హుజూరాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా గురువారం ఈశ్వర్‌సింగ్ ఠాకూర్ బాధ్యతలు చేపట్టారు. పలువురు ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికారు.

చొప్పదండి మండల ఎలక్ట్రీషియన్ అసోసియేషన్

చొప్పదండి: ఎలక్ట్రీషియన్ చొప్పదండి మండల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చింతల తాడెం శంకర్, ఉపాధ్యక్షుడిడుగా మల్యాల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎలిగేటి వెంకటేశం, కోశాధికారిగా మహ్మద్ అక్బర్, శనిగరపు సాగర్‌ను ఎన్నుకున్నారు.

లేబర్ సంఘం ఎన్నిక

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వర లేబర్ అసోషియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కోలపురి కార్తిక్, ఉపాధ్యక్షుడిగా చిర్ర మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కోలపురి సాగర్, కోశాధికారిగా బత్తుల హరీశ్, ప్రచార కార్యదర్శిగా గజ్జెల రాములు, సంయుక్త కార్యదర్శిగా పెరుమాండ్ల గోపాల్, గౌరవ అధ్యక్షుడిగా బత్తుల లక్ష్మీనారాయణ, వెల్మ రఘుపతిరెడ్డి, ముద్దం కుమార్, లింగాల ఆనంద్, తదితరులు నియామకమయ్యారు.

సివిల్ సప్లై ఎండీని కలిసిన తుమ్మేటి

జమ్మికుంట: సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్రసింగ్ చౌహాన్‌ను జమ్మికుంట కాంగ్రెస్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ చేస్తూ మిల్లుయాజమానులు అక్రమాలకు పాల్పడుతున్నరని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపాడు.

ఐకేపీ ఏపీఎంకు సన్మానం

సైదాపూర్: కరీంనగర్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా నియామకమైన సైదాపూర్ ఐకేపీ ఏపీఎం కుమారస్వామిని గురువారం మండల మహిళా స్వశక్తి సంఘాల అధ్యక్షులు, సీఏలు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. సంతోషిమాత మండల మహిళా అధ్యక్షురాలు సమ్మ రజిత, తదితరులున్నారు.

రక్తదానం

రామడుగు: మండలంలోని వెదిర గ్రామానికి చెందిన శనిగరపు అనిల్ రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు జన్మదినం పురస్కరించుకొని కరీంనగర్‌లో ఓ పాపకు రక్తం అవసరం కాగా రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన అనిల్‌ను పలువురు బీఆర్‌ఎస్ నాయకులు అభినందించారు.

ఆధ్యాత్మికం

రాములోరి అక్షింతలు పంపిణీ


జమ్మికుంట: అక్షింతలు స్వీకరిస్తున్న భక్తులు

జమ్మికుంట: పట్టణంలోని ఎనిమిదో వార్డులో కౌన్సిలర్ పొనగంటి శ్రీలతసంపత్ ఆధ్వర్యంలో అయోధ్య రాములోరి అక్షింతలకు మారుతినగర్ శ్రీపంచముఖ అంజనేయస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి అక్షింతలు స్వీకరించారు. పొనగంటి సాత్విక్, రమేశ్ భక్తులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్‌లో రాములోరి అక్షింతల ఊరేగింపు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎడ్ల అంజిరెడ్డి, ఎలుక చంద్రశేఖర్, గుంటుకు కనకయ్య, సాన సాయిప్రసాద్, ఇనుకొండ అశోక్‌రెడ్డి, సానగొండ అజయ్, కట్ట బ్రహ్మం, కన్నం నర్సయ్య, శివారెడ్డి, కునమల్ల యశ్వంత్ పాల్గొన్నారు.


తిమ్మాపూర్: మహాత్మానగర్‌లో...

భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

హుజూరాబాద్: పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం కూడరై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గోదా రంగనాథస్వామికి తెల్లవారు జామునే భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కలశాలతో పూజలు చేశారు. కార్యక్రమంలో కేసీ క్యాంపు వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి నందకిషోరాచార్యులు, రామాలయ పూజారి శ్రీధర్ ఆచార్యులు, ధర్మకర్త క్యాస చక్రధర్, అరుణ్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం ధనుర్మాసంలో భాగంగా ఆలయ శేషం రామాచార్యులు ఆధ్వర్యంలో కూడరై ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి, గోదాదేవి అమ్మవారికి అభిషేకం, నోము, అర్చనలు చేశారురు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.సుధాకర్, గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

14 నుంచి బ్రహ్మోత్సవాలు

గంగాధర: భక్తుల పాలిటి కొంగు బంగారంగా నిలుస్తున్న మండలంలోని కోట్ల నర్సింహులపల్లి గ్రామం నందగిరి వీరభద్రస్వామి వార్షికోత్సవాలు ఈ నెల 14 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య పూజారి పొరండ్ల శ్రీనివాసశర్మ తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తామని, వార్షికోత్సవాల్లో అన్నదానంతో పాటు నిత్యం సాంస్కృతిక కార్యాక్రమాలుంటాయని సర్పంచ్ తోట కవిత, పూజారి పొరండ్ల శ్రీనివాస్, శంకరయ్య తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించినున్నట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్

యువకుడిపై బీర్‌సీసాతో దాడి

శంకరపట్నం: మండల కేంద్రంలో బుధవారం రాత్రి నాంపల్లి శివాజీ అనే యువకుడిపై బిహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బీర్‌సీసాతో దాడి చేశారు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై లక్ష్మారెడ్డిని వివరణ కోరగా దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కేసు నమోదు

జమ్మికుంట: గుర్తుతెలియని వ్యక్తులు ఇంటికి నిప్పు పెట్టడంతో బైక్ దగ్ధమైన సంఘటన మండలంలోని వావిలాలలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివారాలు.. ఈ నెల 7న గ్రామానికి చెందిన కొండ రవి ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పుపెట్టారు. దీంతో ఇంటి ఎదుట ఉన్న బైక్ దగ్ధమైందని, బాధితుడి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ బార్పటి రమేశ్ వివరించారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

గంగాధర: మండలంలోని వివిధ గ్రామాలకు రామడుగు మండలం వన్నారం గ్రామ వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్సై అభిలాశ్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జమ్మికుంట: మానేరు వాగు పరివాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారంపట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ బార్పటి రమేశ్ తెలిపారు. మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన ఇద్దరు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా తనుగుల రోడ్డుపై పట్టుకున్నామని, వారిపై కేసు నమోదు చేశామన్నారు.

• పంటల పరిశీలన

హుజూరాబాద్‌రూరల్: మున్సిపాలిటీ పరిధి లోని ఇప్పలనర్సింగాపూర్ గ్రామంలో గూడురి మల్లారెడ్డి, స్వామిరెడ్డి వ్యవసాయ క్షేత్రాల్లోని ఆయిల్‌పామ్‌ను గురువారం ఏడీఏ సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు సాగులో జాగ్రత్తలు, మెలవకులు పాటిస్తే అధిక లాభాలు ఉంటాయన్నారు. వెంట ఏఈవో సతీశ్‌కుమార్, రైతులు ఉన్నారు.

• ఎరువుల దుకాణాలు తనిఖీ

చొప్పదండి: పట్టణంలోని ఫెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ గురువారం తనిఖీ చేశారు. గ్రౌండ్ స్టాక్ బస్తాలను వెరిఫై చేయడంతో పాటు డీలర్ ఔట్‌లెట్‌ను పరిశీలించామని తెలిపారు. వెంట సిబ్బంది, దుకాణాల యజమానులున్నారు.

విధుల్లో అలసత్వం.. నిర్లక్ష్యం

• అందుబాటులో ఉండని కార్యదర్శులు

చిగురుమామిడి: మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 7–9 గంటల వరకు గ్రామాలకు చేరుకొని (డీఎస్‌ఆర్)డెయిలీ శానిటేషన్ రిపోర్టు యాప్‌లో ఫొటోలు పెట్టాలి. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు సంబంధించిన పనులు చేయాల్సి ఉంది. ఒకవేల మండలపరిషత్‌లో సమీక్షా సమావేశాలుంటే కారోబార్లకు బాధ్యతలు అప్పగించి వెళ్లాలి. కానీ కొందరు కార్యదర్శులు ఆఫీసు పనివేళల్లోనే డీఎస్‌ఆర్ పెట్టి సొంత పనులకు వెళ్తున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు ఏం చేస్తున్నారు, క్షేత్రస్థాయిలో అప్పగించిన పనులు, ప్రజల పట్ల వారి ప్రవర్తన ఎలా ఉంది, ఇంటి, నల్లా బిల్లులు, నూతన ఇంటి నిర్మాణాల అనుమతులు ఏమేరకు వచ్చాయి వంటి వాటిపై మండలస్థాయి ఉన్నతాధికారులు తనిఖీ చేయడంలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎంపీడీఓ, ఎంపీఓ ఎవరో ఒకరు వారంలో రెండు గ్రామాలను విజిట్ చేస్తే గ్రామాలు ఇంకా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గాగిరెడ్డిపల్లి జీపీ కార్యాలయానికి గురువారం మధ్యాహ్న సమయంలో తాళం వేసి ఉంది. దీంతో పలువురు గ్రామస్తులు వివిధ పనుల నిమిత్తం వచ్చి వెనుదిరిగారు. కారోబార్, మల్టీపర్పస్ వర్కర్ పంచాయతీ కార్యదర్శి ఎక్కడికి వెళ్లారని చెప్పకపోవడం కొసమెరుపు. ఈ విషయంపై కార్యదర్శిని ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించగా అందుబాటులోకిరాలేదు. కార్యదర్శులు ఉదయం ఎనమిది గంటల వరకే గ్రామాలకు చేరుకొని యాప్‌లో డీఎస్‌ఆర్ పెట్టాలి. ఏదైన పనినిమిత్తం వెళ్తే కారోబార్లకు చెప్పాలి. పనివేళల్లో కార్యాలయాలకు తాళం వేసి ఉంటే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ ఎం. నర్సయ్య తెలిపారు.


గాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి గదికి తాళం